New Relic
Onboard Instant MongoDB

Test Drive KIGER now
Fill you to ge from neares

మాంసం దుకాణాలవై వీఎంసీ అధికారుల సోదాలు

300 కేజీల కుళ్లిన మటను, చికెను స్వాధీనం

కుళ్లిన మాంసంను నిర్వీర్యం చేస్తున్న వెటర్నరీ సర్జన్ డా.రవిచంద్ర

విజయవాడ కార్పొరేషన్, సెప్టెంబర్ 4(ప్రభా న్యూస్): విజయవాడలో మాంసా దుకాణాలపై వీఎంసీ అధికారుల ఆకస్మిక తనిఖీలు చేశారు. కుళ్ళిన మాంసాన్ని విక్రయిస్తున్నారన్న సమాచారంతో మున్సిపల్ కార్పొరేషన్ వెటర్నరీ సర్జన్ డా.రవిచంద్ర ఆధ్వర్యంలో సోదాలు నిర్వహించారు. మాచవరం, బీఆర్‌టీఎస్ రోడ్డు, ప్రకాష్‌నగర్‌లోని మార్కెట్లలో తనిఖీలు చేయగా,5 షాపులలో కుళ్లిన మాంసం అమ్ముతున్నారని అధికారులు సోదాలో తేలింది.ఈసోదాలో మొత్తం 300 కేజీల కుళ్ళిన మటన్, చికెన్ స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. కుళ్లిపోయిన మాంసం తింటే అనారోగ్యానికి గురవుతారని ఆయన తెలిపారు. కుళ్లిపోయిన మాంసాన్ని విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రవిచంద్ర సూచించారు. ఎన్నిసార్లు హెచ్చరించిన మాట వినకపోతే షాపులు సీజ్ చేస్తాంఅని దుకాణ దారులను హెచ్చరించారు.

బైక్ ఢీ.. వృద్ధుడు మృతి

చిట్టినగర్: విజయవాడ కానూరు బ్యాంకు కాలనీ కి చెందిన వి.పూర్ణ ప్రశాంత్ అనే వ్యక్తి బైక్ ఢీ కొట్టడంతో తలకు గాయం అయి తన తండ్రి మరణించినట్లు టూటౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. 66 సంవత్సరాలు వయస్సు గల తన తండ్రి ట్రైనింగ్ సెంటర్ ను నిర్వహిస్తుంటారు అని, ట్రైనింగ్ సెంటర్ లో పనిచేసే ధనరాజ్ వ్యక్తిని స్కూటీ పై వెనుక కుర్చోబెట్టుకొని, ఇంటికి తిరిగి వస్తుండగా జక్కంపూడి కాలనీ ఆంజనేయులు స్వామి గుడి మలుపు వద్దకు రాగానే ఎదురుగా 17 సంవత్సరాల వయస్సు గల బాలుడు తన బైక్‌తో అతి వేగంగా నిర్లక్ష్యంగా తన తండ్రిని ఢీ కొట్టడంతో ఆయన క్రింద పడి తలకు గాయమైంది అని, వెనుక కూర్చున్న వ్యక్తి కాలు కింద పడిపోయాడు అని అక్కడ వారు తన తండ్రిని అంబులెన్స్ లో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కు తీసుకు వెళ్ళగా డ్యూటీ డాక్టర్ పరిశీలించి అప్పటికే ఆయన చనిపోయారు అని చెప్పారు. కనుక తగిన చర్యలు తీసుకోవాలని అని పూర్ణ ప్రశాంత్ కొత్తపేట పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేశారు.

వలంటరీ సేవలు అభినందనీయం: మల్లేశ్వరి

ఆస్పత్రిలో మహిళకు పింఛను అందజేస్తున్న వలంటీర్

సత్యనారాయణపురం,సెప్టెంబర్ 4(ప్రభా న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ వలన ప్రజలకు మరింతగా సేవలు చేరువ అవుతున్నాయని 27వ డివిజన్ కార్పొరేటర్ కొండాయి గుంట మల్లేశ్వరి బలరాం అన్నారు. ఆదివారం డివిజన్లోని సచివాలయ సిబ్బంది పెన్షన్లు పంపిణీ చేసే క్రమంలో రెండు వందల సచివాలయ వాలంటరీ భాగ్యలక్ష్మి ప్రాంతానికి చెందిన రాజనాల లక్ష్మీ నాంచారమ్మ, వృద్ధురాలు ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందు తున్నట్లు కుటుంబ సభ్యులు వాలంటరీకి తెలియజేశారు. వెంటనే వాలంటరీ వృద్ధురాలు చికిత్సపొందుతున్న హాస్పిటల్‌కి వెళ్లి పెన్షన్ ఇవ్వడం గమనార్హం. ఈ విషయం తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ మల్లేశ్వరి బలరాం వాలంటరీని అభినందించారు. సచివాలయ వ్యవస్థ వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని వ్యవస్థను ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి డివిజన్ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

చెన్నుపాటి గాంధీపై దాడి హేయం: మాజీ కార్పొరేటర్

మాట్లాడుతున్న గండూరి మహేష్

సత్యనారాయణపురం, సెప్టెంబర్ 4(ప్రభా న్యూస్): తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ చెన్నుపాటి గాంధీపై దాడి చేసి గాయపరిచిన దోషులను వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని తెలుగుదేశం పార్టీ మాజీ కార్పొరేటర్ గండూరి మహేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలో నివసించే మాజీ కార్పొరేటర్ చెన్నుపాటి గాంధీపై వైసిపికి ఏందిరా కొంతమంది రౌడీ మూకలు దాడి చేసి గాయపరిచిన విషయం తెలుసుకున్న గండూరి మహేష్ వెంటనే గాయపడిన చెన్నుపాటిని పరామర్శించిన టు చెప్పారు. ఆదివారం విలేకర్ల సమావేశంలో మహేష్ మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం టీడీపీ నాయకుల పైన, కార్యకర్తలపైన దాడులు చేస్తున్నారని ఈ దాడులను తాము ఖండిస్తున్నామన్నారు. నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేసే వ్యక్తి ప్రజలకు అండుబాటులో ఉండే గాంధీ లాంటి వ్యక్తి పీడ దాడులు చేయాలని ఎందుకనిపించిందో అర్థం కావడం లేదని అన్నారు. కార్యకర్తలపైదాడులుచేస్తూభయభ్రాంతులకుగురిచేయటం దుర్మార్గమైన చర్య అన్నారు. పోలీస్ శాఖ కూడా ఈ దాడి పై సమగ్ర విచారణ జరిపి దోషులను చిత్రించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో చింతకాయల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వైసీపీవి హత్యా రాజకీయాలు

శాసనసభ్యులు గద్దె రామమోహన్

సెంట్రల్ ఏసీపీ భాదర్ భాషాకు వినతిపత్రం అందిస్తున్న తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే గద్దె రామమోహన్, ఎమ్మెల్సీ అశోక్‌బాబు, తదితర టీడీపీ శ్రేణులు

విజయవాడ (క్రైమ్) (ప్రభ న్యూస్): తూర్పు నియోజకవర్గంఅంతా ప్రశాంతంగా ఉండేదిఅని..గత రెండు సంవత్సరాలుగా వైసీపీ శ్రేణులు హత్యా రాజకీయాలు చేస్తున్నారని, వాటిని నిరోధించాల్సిన అవసరం పోలీసు శాఖపై ఉందని, తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ఆరోపించారు. ఆదివారం పటమట సెంట్రల్ ఏసీపి కార్యాలయానికి గద్దె రామ్మోహన్ టిడిపి నాయకులు, ఎమ్మెల్సీ అశోక్ బాబు కలిసి వెళ్లారు. పథకం ప్రకారమే మాజీ కార్పొరేటర్ గాంధీపై హత్యాయత్నం చేశారని ఆరోపించారు. దీనిపై సమగ్ర దర్యాప్తు జరేూసిని సెంట్రల్ ఏసిపి కి వినతి పత్రం అందించారు.

పథకం ప్రకారమే హత్య యత్నం

పథకం ప్రకారమే గాంధీపై వైసిపి కార్యకర్తలు దాడి చేశారన్నారు. శాసనసభ్యులు గద్దె రామమోహన్ మాట్లాడుతూ విజయవాడ నగర ప్రజలు ప్రశాంత వాతావరణం కోరుకుంటున్నారని, కాని కొందరు వైకాపా నాయకులు దాడులకు, దౌర్జన్యాలకు, హత్యా యత్నాలకు పాల్పడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారన్నారు. శాంతి భద్రతలకు ఇబ్బంది కలిగిస్తే ప్రజలు తిరస్కరిస్తారన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. వైకాపా వారు కొందరిని గంజాయిలుకు బానిసలుగా చేసి వారిని దౌర్జన్యాలకు, దాడులకు ఉసిగొలుపుతున్నారన్నారు. గతంలో తెదేపా కేంద్ర కార్యాలయంపై దాడి చేసి పర్చుబర్ ఏవిధంగా ధ్వంసం చేశారో, అలాగే పట్టాభి ఇంటిపై ఏవిధంగా దాడి జరిగిందో మళ్ళీ వారి నేతృత్వంలోనే గాంధీపై హత్యాయత్నం జరిగిందన్న విషయం నగర ప్రజలందరికీ తెలుసన్నారు. గాంధీపై జరిగిన దాడిలో అతని కుడికన్ను పూర్తిగా దెబ్బతిందని, ఈలోపు చుట్టు ప్రక్కలవారు వెంటనే రావడంతో వారుపారిపోయారని, లేకపోతే గాంధీని హత్యచేసేవారన్నారు. తాము ఏ.సి.పి.ని కలిసి గాంధీపై ఎవరైతే హత్యయత్నం చేశారో వారిని కఠినంగాశిక్షించిఇటువంటిసంఘటనలుజరకుపునరావృతం కాకుండా చూడాలని కోరామన్నారు. దీనిపై పోలీ సులు తగిన చర్యలు తీసు కోని పక్షంలో తాము పార్టీ తరుపున ప్రజా ఉద్యమం చేస్తామన్నారు.

ఎమ్మెల్సీ అశోక్ బాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ శాంతియుతంగానే వ్యవహరిస్తుందని, కానీ వైకాపా వారు రాష్ట్రవ్యాప్తంగా కూడా తమపై దాడులు చేస్తూ, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారన్నారు. గాంధీపై దాడి జరిగి కొన్ని గంటలు జరిగినప్పటికీ కనీసం ఎటువంటి ఎఫ్.ఆర్.ఐ నమోదు చేయకపోవడం దారుణమన్నారు. గాంధీపై చాలా ప్రిప్లాన్డ్‌గా హత్యాయత్నం జరిగిందని, దీని వెనుకవైసిపి తూర్పు ఇన్చార్జి అవినాష్ అనుచరవర్గం, వైకాపా డివిజన్ ప్రెసిడింగ్, ఇటీవల గాంధీ భార్యపై పోటీచేసి వారే ఉన్నారన్నారు. పోలీసు వ్యవస్థ పీటిపై పూర్తిస్థాయిలో స్పందించి, అసాంఘిక వ్యవహారాలకు పాల్పడుతున్న వారిని కట్టడిచేయాలని, లేకపోతే రానున్న రోజుల్లో వైకాపా వారు పోలీసులపైనే దాడిచేసే పరిస్థితులు వస్తాయన్నారు. వైకాపా నాయకుల ఒత్తిడితో బాధితుడైన గాంధీపైనే కేసు పెట్టేందుకు ప్రయత్నం జరుగుతుందన్నారు. గాంధీ కుటుంబానికి పార్టీ పూర్తిగా అండగా ఉంటుందన్నారు. కేవలం గంజాయి, పోలీసుల అలసత్వం వల్ల విజయవాడలో అసాంఘిక మూకలు పేట్రేగిపోతున్నాయన్నారు.

గాంధీపై జరిగిన హత్యాయత్నం ఘటనపై అశోక్ నగర్‌లోని తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తూర్పు నియోజకవర్గ సమన్వయ కమిటీ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులంతా కూడా గాంధీపై జరిగిన దాడిని ఖండించారు. రానున్న రోజుల్లో ఇటువంటి సంఘనలు పునరావృతం కాకుండా పార్టీ తరుపున పూర్తి స్థాయిలో పోరాటం చేయాలని కమిటీ తీర్మానం చేసింది.

కార్యక్రమాలలో కార్పొరేటర్ జాస్తి సాంబశివ రావు, ముమ్మనేని ప్రసాద్, దేవినేని అవర్న పొట్లూరి సాయిబాబు, చెన్నుపాటి ఉషారాణి, ఎస్.ఫిరోజ్, నందిపాటి దేవానంద్, రత్నం రమేష్, పేరేపి ఈశ్వర్, ఇడానియేలు, గుమ్మడి గురుప్రసాద్, గద్దె ప్రసాద్, గంగాధర్, దేవేంద్ర, నర్రా కిషోర్, దుర్గారావు, సంజయ్యర్థ, కోనేరు రాజేష్, వల్లూరు మధు, శాయన సత్యనారాయణ, భాగం సాయి, పటమటసతీష్ చంద్ర, పలిశెట్టి అన్నారావు, వీరుబాబులతో పాటు పెద్దఎత్తున పార్టీ శ్రేణులు ఉన్నారు.

వైభవంగా గణనాథుని నిమజ్జనం

నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ శర్వాణి మూర్తి, తదితరులు

సత్యనారాయణపురం,సెప్టెంబర్ 4(ప్రభా న్యూస్) : స్థానిక శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానము నందు వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ గణపతి కి వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా చవితి నాటి నుండి ప్రతిరోజు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలతోపాటు, హారతులు అనంతరం మంత్ర పుష్పం కార్యక్రమాలు నిర్విరామం గా శనివారం వరకు భక్తుల సమక్షంలో జరిగాయి. ఆదివారం దేవస్థాన ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి మట్టి వినాయకుని ప్రతి మనం దేవస్థాన ప్రాంగణంలో ప్రత్యేక హారతులు, అభిషేకాలు అనంతరం నిమజ్జన కార్యక్రమం దేవస్థానం పాలకవర్గ వైర్మన్ కొల్లూరు రామకృష్ణ దంపతులచే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ శర్వాణి మూర్తి హజరయ్యి గణనాథునికి పూజల అనంతరం నిమజ్జన కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా శర్వాణి మూర్తి మాట్లాడుతూ గణ నాథుని ఆశీస్సులు ప్రజలకు, రాష్ట్ర ప్రభుత్వానికి, నియోజకవర్గ శాసనసభ్యులు మల్లాది విష్ణు, డివిజన్ వాసులపై ఉండాలని కోరారు. ప్రతి ఏటా మాదిరిగానే ఈ సంవత్సరం కూడా గణనాథుని నిమజ్జన కార్యక్రమం దేవాలయ ప్రాంగణంలో భక్తుల సమక్షంలో నిర్వహించినందుకు పాలకవర్గాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కో ఆర్డినేటర్ దోనేపూడి శ్రీనివాసరావు, డివిజన్ నాయకులు శనగ వరపు శ్రీనివాసరావు, మాజీ వైర్మన్ వైలవరం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

51వ డివిజన్‌లో అన్నదానం

వన్‌టౌన్, సెప్టెంబర్ 4 (ప్రభన్యూస్): వినాయక చవితి వేడుకల్లో భాగంగా కొత్తపేట 51వ డివిజన్‌లోని అడ్డరోడ్డు ప్రాంతంలో సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి విద్యార్థి విభాగం నాయకులు దాడి మురళి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. రెడ్డికా సంగం అధ్యక్షులు గురుమూర్తి రెడ్డి, స్థానిక నాయకులు నర్సింహ, రమణతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

LAKIREDDY BALI REDDY COLLEGE OF ENGINEERING
(Autonomous)
MYLAVARAM – 521230, NTR Dt., Andhra Pradesh
Ph: 08659-222933, Email: lbcemym@lbrce.ac.in, www.lbrce.ac.in

APPLICATIONS ARE INVITED FOR CATEGORY – B (NRI Quota) SEATS FOR THE A.Y 2022-23

B.Tech.	ECE	CSE	CSE (AI&ML)	ME	EEE	IT	AI&DS	ASE	CIVIL
Intake	180	180	60	120	120	120	120	60	60
Cat 'B' NRI (15%)	27	27	9	18	18	18	18	9	9

Applications can be obtained from the college office (10.00 A.M. to 5.00 P.M) or can be downloaded from the college website from **05-09-2022 to 10-09-2022.** Filled in applications along with copies of relevant certificates and non-refundable application fee of Rs.1000/- in cash / by D.D in favour of the Principal, Lakireddy Bali Reddy College of Engineering shall be submitted to the college on or before **10-09-2022.** Merit list will be displayed in the Notice Board and Website of the Institution on **12-09-2022. Admissions will be made as per APSCHE Guidelines. Tuition fee of US$5,000/- (US Dollars) per annum shall be paid by the candidate admitted under this category.**

For Admissions contact: 7386349999, 9912030759

04-09-2022 Sd/-PRINCIPAL